


**Krishnashtami Celebrations held on 04-09-2026**


MALINENI LAKSHMAIAH
Krishnam
Vande
Jagathgurum


MALINENI LAKSHMAIAH
WOMEN'S ENGINEERING COLLEGE




MALINENI LAKSHMAIAH
WOMEN'S ENGINEERING COLLEGE
( AUTONOMOUS )
MLEW
Happy
Janmashtami




MALINENI LAKSHMAIAH
WOMEN'S ENGINEERING COLLEGE


राधे-राधे
CSE
CSE
CSE
CSE
CSE


ECE






HAPPY


CSE
Data Science


PHARMACY



Happy Krishnastami
AI & DS

APTEL/26/A1085
జై భీమ్
వాయిస్ టుడే

# మలినేని ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**పల్నాడు జిల్లా బ్యూరో గుంటూరు . సెప్టెంబర్ 4. జై భీమ్ వాయిస్ టుడే**

మలినేని ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్లు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీకృష్ణుని జీవితం, ఆయన బోధించిన ధర్మం, కర్తవ్యనిష్ఠ, ధైర్యం, సత్యం వంటి విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలని ఆయన సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని తెలిపారు.

తదుపరి డీన్ అకడమిక్స్ ప్రొఫెసర్ కిశోర్ బాబు మాట్లాడుతూ శ్రీకృష్ణుని జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.

సైన్స్ & హ్యూమానిటీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఏ ఎస్ కె చైతన్య గారు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, నైతిక విలువలకు ప్రతీక అని వివరించారు. విద్యార్థులు తమ ప్రతిభను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వెలికితీయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. అప్పారావు , డైరెక్టర్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు , వివిధ విభాగాల డీన్లు, అన్ని విభాగాల అధిపతులు విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీకృష్ణుని బోధనలు నేటి యువతకు ఎంతో అవసరమని, విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలను పెంపొందించుకోవాలని వారు సూచించారు.

వేడుకల్లో భాగంగా విద్యార్థినులు కోలాటం, సాంస్కృతిక నృత్యాలు, స్కిట్లు, భక్తి గీతాలు, మేళం తదితర కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. విద్యార్థినుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు పాల్గొనడంతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

అనంతరం సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహనతో పాటు ఐక్యత, ఆనందం, సృజనాత్మకతను పెంపొందించాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్లు , డైరెక్టర్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు , ప్రిన్సిపాల్ డా. జె. అప్పారావు , డీన్ అకడమిక్స్ ప్రొఫెసర్ కిశోర్ బాబు , S&H HOD ప్రొఫెసర్ ASK చైతన్య , అన్ని విభాగాల డీన్లు, హెచ్ ఓ డి లు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

Scan to Read Full Paper

# భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులు గౌరవించాలి

- శ్రీకృష్ణుని ధర్మ బోధనలు యువతకు మార్గదర్శకం
- చైర్మన్ మలినేని పెరుమాళ్ళు
- మలినేని ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



వేడుకల్లో కోలాటం ఆడుతున్న విద్యార్థినిలు

వట్టిచెరుకూరు సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రభ)విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని మలినేని ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్లు సూచించారు. పుల్లడిగుంటలోని మలినేని ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి జీవితం కేవలం ఆధ్యాత్మికతకు మాత్రమే పరిమితం కాదని, ధర్మం, కర్తవ్యనిష్ఠ ధైర్యం, నాయకత్వం, సత్యనిష్ఠ వంటి అనేక జీవన విలువలకు అది ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుని బోధనలను స్ఫూర్తిగా తీసుకుని తమ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో తమకు నచ్చిన రంగంలో రాణించడంతో పాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతినిధులుగా నిలవాలని ఆకాంక్షించారు.జన్మాష్టమి వంటి పండుగలను కళాశాలల్లో నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని, అదే సమయంలో వారి సృజనాత్మక ప్రతిభకు మంచి వేదిక లభిస్తుందని పెరుమాళ్లు తెలిపారు. ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు... శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని సందడి చేశారు. కోలాటం, సాంస్కృతిక నృత్యాలు, స్కిట్లు, భక్తి గీతాలు, మేళం తదితర కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. విద్యార్థినుల కళా ప్రదర్శనలు అధ్యాపకులు, సిబ్బందిని విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడంతో కళాశాల ప్రాంగణం కృష్ణ నామస్మరణలతో మార్మోగింది. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆనందాన్ని నింపింది.'ఈ సందర్భంగా డీన్ అకడమిక్స్ ప్రొఫెసర్ కిశోర్ బాబు మాట్లాడుతూ శ్రీకృష్ణుని జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా అధిగమించాలని సూచించా రు. సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఏ ఎస్ కె చైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, నైతిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. అప్పారావు, డైరెక్టర్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల డీన్లు, హెచ్ఓడీలు విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, నైతి క విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. చైర్మన్ మలినేని పెరుమాళ్లు, డైరెక్టర్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. జె. అప్పారావు, డీన్ అక డమిక్స్ ప్రొఫెసర్ కిశోర్ బాబు, ఎస్ అండ్ హెచ్ హెచ్ ఓ డి ప్రొఫెసర్ ఏ ఎస్ కె చైత న్య, అన్ని విభాగాల డీన్లు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను గౌరవించాలి

## మలినేని విద్యాసంస్థల చైర్మన్ పెరుమాళ్లు.

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతోపాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని వాటిని గౌరవించాలని మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ల



పేర్కొన్నారు. మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డా.పెరుమాళ్ల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..శ్రీకృష్ణుని జీవితం, ఆయన బోధించిన ధర్మం, కర్తవ్యనిష్ఠ, ధైర్యం, సత్యం వంటి విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలన్నారు. ఈ వేడుకలు భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగేయని తెలిపారు. శ్రీకృష్ణుని బోధనలు నేటి యువతకు ఎంతో అవసరమని, విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహనతో పాటు ఐక్యత, ఆనందం, సృజనాత్మకతను పెంపొందించాయని పేర్కొన్నారు. అకడమిక్ డీన్ ప్రొఫెసర్ కిశోర్ బాబు మాట్లాడుతూ..శ్రీకృష్ణుని జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయక మని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. సైన్స్ హ్యూమానిటీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఏఎస్కె చైతన్య మాట్లాడుతూ..శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, నైతిక విలువలకు ప్రతీకని వివరించారు. విద్యార్థులు తమ ప్రతిభను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వెలికితీయడం అభినందనీయమన్నారు.

వేడుకల్లో భాగంగా విద్యార్థినులు కోలాటం, సాంస్కృతిక నృత్యాలు, స్కిట్లు, భక్తి గీతాలు, మేళం, తదితర కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. విద్యార్థినుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు పాల్గొనడంతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.అప్పారావు, డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు, ఎస్ హెచ్ హెచ్ఓడి ప్రొఫెసర్ ఏఎస్కె చైతన్య, అన్ని విభాగాల డీన్లు, హెచ్ఓడిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.